క్లుప్తంగా

నిత్యావసర వస్తువుల పంపిణీ


నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని జానకిరామయ్య కళ్యాణ మండపంలో 117 మంది పారిశుధ్య కార్మికులకు బీజేపీ నాయకుడు కొండమరాజు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కత్తి రాజారెడ్డి, సునీల్ వైట్లా, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక నుంచి గూగూడుకు భక్తుల పాదయాత్ర


ధర్మవరానికి చేరుకున్న భక్తులు

ధర్మవరం: కర్ణాటకకు చెందిన భక్తులు గూగూడుకు చేపట్టిన పాదయాత్ర మంగళవారం ధర్మవరానికి చేరుకుంది. చిక్కబళ్లాపూర్ జిల్లా బాగేపల్లి తాలూకా మల్లసంద్రానికి చెందిన భక్తులు ఈనెల 21 నుంచి పాదయాత్ర ప్రారంభించారు. గూగూడు కుళ్లాయిస్వామి, ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు ఏటా 140 కిమీ పాదయాత్ర చేస్తున్నట్లు భక్తులు ఆదినారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్, వీర నారాయణ, హరినాథ్, కమల్ బాబు, బాబయ్య, నబీసాబ్ తదితరులు తెలిపారు.

ఆర్యవైశ్య మహాసభ సంయుక్త కార్యదర్శిగా సాయిప్రసాద్


సాయి ప్రసాద్‌కు నియామకపత్రం అందిస్తున్న కోటా సత్యనారాయణ

పుట్టపర్తి టౌన్: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభల రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ధర్మవరానికి చెందిన టీఎస్ సాయి ప్రసాద్ ఎంపికయ్యారు. ఈమేరకు ప్రపంచ మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ నియామక పత్రం పంపారు. రాష్ట్ర మహాసభ రాజకీయ విభాగం చైర్మన్ కోటా సత్యనారాయణ మంగళవారం అందించారు.

వృద్ధులకు అన్నదానం

ధర్మవరం రూరల్: గొట్లూరు అనాథాశ్రమంలోని వృద్ధులు, అనాథలకు ధర్మవరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోరకాటి పెద్దారెడ్డి, ఆయన సతీమణి గోరకాటి పుల్లమ్మల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

రేపు జగనన్న ఆరోగ్య సురక్ష

బత్తలపల్లి : మండలంలోని ఈదుల ముష్టూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సాయి మనోహర్, సర్పంచు చెడిపోతుల గోపాల్, ఎంపీటీసీ సభ్యురాలు రేణుక మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు విలేజ్ క్లినిక్ ఆవరణలో ఆరోగ్య సురక్ష శిబిరం జరుగుతుందన్నారు.

దసరా కానుకల అందజేత


దసరా కానుకలు అందిస్తున్న క్రిస్టినా

పుట్టపర్తిరూరల్ : పోలెండ్ దేశానికి చెందిన క్రిస్టినా నిరుపేదలకు దసరా కానుకలు అందజేశారు. పుట్టపర్తి పరిసర గ్రామాల పరిధిలోని పేదలకు పది రకాల నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు. సత్యసాయి బాబా భక్తురాలైన తాను బాబా స్ఫూర్తితో పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు క్రిస్టినా తెలిపారు.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన


బహుమతులు అందిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గాయత్రి ఆలయంలో సోమవారం రాత్రి లలిత నాట్య కళానికేతన్ మాస్టర్ బాబుబాలాజీ ఆధ్వర్యంలో చిన్నారుల నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి, సభ్యులు శ్యామ్‌రావు, విజయ్‌కుమార్, రాజశేఖర్‌శర్మ పాల్గొన్నారు. చిన్నారులకు బహుమతులు అందించారు.

వైభవం..విజయదశమి ఉత్సవం


ధర్మవరంలో అలంకరణలో వేంకటేశ్వరస్వామి


తాడిమర్రి మండలం పెద్దకోట్లలో చౌడేశ్వరిదేవి


ధర్మవరంలో ప్రత్యేక పూలపల్లకీపై ఊరేగుతున్న వేంకటేశ్వరస్వామి


ముదిగుబ్బలో ప్రత్యేక అలంకరణలో పి.కొత్తపల్లి చౌడేశ్వరిదేవి


బత్తలపల్లిలో వాహనాలకు పూజలు చేసిన దృశ్యం


బత్తలపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీనేత గుర్రం శ్రీనివాసరెడ్డి


నల్లచెరువులో అలంకరణలో పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి


కొత్తచెరువులో దుర్గామాత అలంకరణలో అమ్మవారు


ఎన్పీకుంట మండలం పి.కొత్తపల్లిలో చౌడేశ్వరీదేవి


పుట్టపర్తిలో రాజరాజేశ్వరిమాతగా పూజలందుకున్న సత్యమ్మ


బత్తలపల్లిలో విశేష పూజలందుకుంటున్న లలితా త్రిపుర సుందరిదేవి


బత్తలపల్లిలో విశేష పూజలందుకుంటున్న కొల్లాపురమ్మ

పుట్టపర్తి టౌన్ /ప్రశాంతి నిలయం: నియోజకవర్గ వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుట్టపర్తిలో కన్యకాపరమేశ్వరి, రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎనుములపల్లి దుర్గమ్మ గుడిలో పూర్ణాహుతితో యజ్ఞం చేశారు. సత్యమ్మ ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఆయన సతీమణి అపర్ణారెడ్డి , ట్రస్టు సభ్యులు రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం వారు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అక్కడే ఉన్న సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజుతో కాసేపు ముచ్చటించారు. అంతకు ముందు ఎమ్మెల్యే దంపతులు పట్టణంలోని గ్రామదేవత సత్యమ్మ ఆలయంలో పూజలు చేశారు. సత్యమ్మకు పూజలు చేసి, అన్నదానం చేశారు.

ధర్మవరం అర్బన్: దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఆలయాల్లో స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసనగర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పార్వేట ఉత్సవం, ఏకాంతసేవ నిర్వహించారు. అనంతరం స్వామిని ప్రత్యేక పూలపల్లకీపై ఊరేగించారు.

ధర్మవరం పట్టణంలోని కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వసంతోత్సవం మంగళవారం నిర్వహించారు. వాసవీమాతను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. అనంతరం స్వామిని పల్లకీలో ఊరేగించారు.

నల్లచెరువు: పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా మంగళవారం అభిషేకాలు, విశేష పూజలు చేశారు. అన్నదానానికి పులిమివాండ్లపల్లి మండెం పాండురంగారెడ్డి, నిర్మల దంపతులు రూ.10 వేలు, కదిరి పచ్చిపులుసు సురేష్, హరిణి దంపతులు రూ.10 వేలు ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డికి అందించారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని వాసవీమాత గ్రామోత్సవాన్ని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

కొత్తచెరువు: మండల వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి, వాసవీమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవా విగ్రహాలను పల్లకీల్లో ఊరేగించారు. పెద్దమ్మ ఆలయంలో హోమాలు నిర్వహించారు. మంగళవారం చివరి రోజున కనకదుర్గ అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

బత్తలపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం, మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోనూ, ట్రాన్స్‌కో కార్యాలయంలోనూ, పోలీస్ స్టేషన్‌లోనూ ఆయుధ పూజ నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.

ఎన్పీకుంట: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం చౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీ కొత్తపల్లి చౌడేశ్వరిదేవి, జౌకల గ్రామంలోని దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్పీకుంటలోని సాయిబాబా ఆలయంలో సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

తాడిమర్రి: మండలంలోని తాడిమర్రి, ఎం.అగ్రహారం, పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి, మోదుగులకుంట, చిల్లవారిపల్లి, దాడితోట, కునుకుంట్ల, పిన్నదరి, నిడిగల్లు, నార్శింపల్లి తదితర గ్రామాల్లో ప్రజలు దసరా పండుగను జరుపుకున్నారు. చిల్లవారిపల్లి కాటికోటేశ్వర క్షేత్రం, తాడిమర్రిలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం, ఏకపాదంపల్లి, నార్శింపల్లి గ్రామాల్లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు, తాడిమర్రిలోని పురాతన ఆలయం, కునుకుంట్ల, చిల్లకొండయ్యపల్లి గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు.


తాడిమర్రిలో పూజలందుకున్న వాసవీమాత


బత్తలపల్లిలో పూజలందుకుంటున్న అంకాలమ్మ


కనగానపల్లిలో ప్రత్యేక అలంకరణలో మారెమ్మ దేవత


మామిళ్లపల్లిలో పూజలందుకున్న పెద్దమ్మ స్వామి


బత్తలపల్లిలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రజలు


ధర్మవరంలో వసంతోత్సవం జరుపుకుంటున్న ఆర్యవైశ్య యువకులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

బత్తలపల్లి: మండలంలోని బత్తలపల్లి, పోట్లమర్రి, గంటాపురం, ముష్టూరు, రాఘవంపల్లి, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, గుమ్మల్లకుంట, అప్పరాచెరువు, తంబాపురం, జ్వాలాపురం, రామాపురం, మాల్యవంతం, ఉప్పర్లపల్లి, జలాలపురం, గరిశలపల్లి, డి.చెర్లోపల్లి, దంపెట్ల, నల్లబోయనపల్లి, కాటమకుంట, ముద్దనపల్లి, సంగాల తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బత్తలపల్లిలోని లలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వర ఆలయం, కొల్లాపురమ్మ, బళ్లారి దుర్గమ్మ, అంకాలమ్మ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కూడలిలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు చేశారు. పూజల్లో మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, యోగానందచారితో పాటు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో ప్రజలు విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనగానపల్లి, తగరకుంట, మామిళ్లపల్లి, ముక్తాపురం గ్రామాల్లోని సల్లాపురప్ప, పెద్దమ్మ, మారెమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేపకుంట, తగరకుంట, తూంచర్ల గ్రామాల్లో ప్రజలు జమ్మి చెట్లకు పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. పలుచోట్ల గంగమ్మ, దుర్గమ్మ దేవతలను ఊరేగించారు.


పుట్టపర్తిలో సత్యమ్మఆలయ ప్రాంగణంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి దంపతులు

అలరించిన సంగీత కచేరి

ప్రశాంతి నిలయం: సత్యసాయిని కీర్తిస్తూ ప్రముఖ సంగీత విద్వాంసుడు మహేష్ రాఘవన్ బృందం చక్కటి స్వరాలతో ఆలపించిన గీతాలు భక్తులను మైమరపించాయి. ప్రశాంతి నియంలోని సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి చెంత సంగీత కచేరీ నిర్వహించింది. మహేష్ రాఘవన్ బృందాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజు, ట్రస్ట్ సభ్యుడు చక్రవర్తి సన్మానించారు.


కచేరి నిర్వహిస్తున్న మహేష్ రాఘవన్ బృందం

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఓడీ చెరువు: మండల కేంద్రానికి సమీపంలోని కేజీబీవీ వద్ద సోమవారం జరిగిన బస్సు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపిన మేరకు.. కదిరి నుంచి హిందూపురం వెళ్తున్న అద్దె ఆర్టీసీ బస్సు కేజీబీవీ వద్దకు రాగానే బస్సు టైరు పగిలిపోయింది. దీంతో బస్సు కుదుపులకు గురై, ఫుట్‌బోర్డు వద్ద నిలబడి ఉన్న మారుతీ, పెద్దగుట్లపల్లికి చెందిన హాత్విక్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108లో కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

రామగిరి: ఏడుగుర్రాకులపల్లికి చెందిన బాసి రాజ్‌కుమార్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తులు తెలిపిన మేరకు.. కంబదూరు మండలం కురాకులపల్లికి వ్యక్తిగత పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా మార్గంమధ్యలో ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి అర్బన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొంతలపల్లి, అమగొండపాళ్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న పుట్టపర్తి..

పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నడూ లేని విధంగా భూముల ధరలకు రెక్కలొచ్చాయన్నారు. ఎన్‌హెచ్ 342 పనులు శరవేగంగా సాగుతున్నాయని, త్వరలోనే పుట్టపర్తి కేంద్రంగా పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. నియోజకవర్గంలోని నల్లమాడ, గాజులపల్లి వద్ద రిజర్వాయర్‌పనులు జరుగుతున్నాయన్నారు. అన్ని గ్రామాలకూ కృష్ణా జలాలు వచ్చే విధంగా 193 చెరువులు నింపి, 2 లక్షల ఎకరాలకు పైగా భూములను సాగునీటితో పంటలు పండించొచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ హనుమంతరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున, అబ్బర్వర్లు మాధవరెడ్డి, ఫొటో సాయి, ఎంపీటీసీ కుల్లాయప్ప, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్ నాయక్, మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, హనుమంతరెడ్డి, నాయకులు ఆనంద్‌నాయక్, వెంకటేషు, కేశవ, నాగేశం, తిమ్మప్ప, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.


కేశవ కుటుంబ సభ్యులను పార్టీలో చేర్చుకుంటున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పార్టీలో చేరిన టీడీపీ నాయకుడు: టీడీపీ ముఖ్య నాయకుడు బొంతలపల్లికి చెందిన మలగ కేశవ తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

భక్తిశ్రద్ధలతో రుద్ర హోమాలు

పుట్టపర్తి అర్బన్: మండలంలోని మామిళ్లకుంట క్రాస్‌లో ఉన్న లలితా ఆలయంలో యోగా గురువు వర్మాగురూజీ చండీ, రుద్రహోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకొని మంగళారం మధ్యాహ్నం పూర్ణాహుతి ముగియగానే వేలాది మందికి అన్నదానం చేశారు. అనంతరం 2 వేల మంది మహిళలకు చీరలు, జాకెట్లు పంపిణీ చేశారు. పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుట్టపర్తి సమీపంలోని ప్రశాంతి గ్రామం వద్ద వెలసిన భారీ శివలింగ మందిరంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించారు.

సీఎంఏ ఆలిండియా టాపర్‌కు ఆర్థికసాయం

పుట్టపర్తిరూరల్: కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ (సీఎంఏ)లో ఆలిండియా టాపర్ మండ్లి శ్రీకాంత్‌కు ఎన్ఆర్ఐ రూ.40 వేల ఆర్థిక సాయం అందించారు. కోవెలగుట్టపల్లి గ్రామానికి చెందిన దినసరి కూలీలు కేశవ, నాగేంద్రమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ సీఎంఏ ఆలిండియా మొదటిర్యాంకు సాధించాడు. ఆర్థిక సాయం విషయాన్ని కోవెలగుట్టపల్లికి చెందిన నాయకులు జనార్దన్, రాము సోదరులు అమెరికాలో ఉన్న తన బావమరిది దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ధర్మవరానికి చెందిన అమెరికాలో ఉన్న ఎన్ఆర్ఐ హరిప్రసాద్ రూ.40 వేలు అందించారు.


శ్రీకాంత్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న జనార్దన్, రాము

అశ్వవాహనంపై ఖాద్రీశుడు దర్శనం

కదిరి టౌన్: పట్టణంలో విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ, ఆస్థాన సేవ పూజలు చేశారు. ఉత్సవమూర్తులకు (వసంత వల్లభుల స్వామి)శమీపూజ మంటపం వద్ద అర్చకులు పూజలు చేశారు. ఆస్థాన పూజాకైంకర్యాలు పూర్తయిన తర్వాత ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామిని తిరువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థికసాయం


విద్యార్థినికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: రాజేంద్రనగర్‌కు చెందిన పూజారి చౌడయ్య కూతురు చంద్రకళ ఉన్నత చదువుకోసం తొగటవీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు మంగళవారం ఆర్థికసాయం అందించారు. పట్టణంలోని గాంధీనగర్‌కు కాచర్ల నాగరాజు రూ.20 వేలు, తొగటవీర క్షత్రీయ సేవా సంఘం ఆధ్వర్యంలో రూ.15 వేలు అందించారు. కార్యక్రమంలో తొగటవీర క్షత్రీయ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు బండారు ఆదినారాయణ, కార్యదర్శి శంకర్ యుగంధర్, సభ్యులు దాసరి మంజునాథ్, నీలూరి సత్యనారాయణ, మాయకుంట్ల సత్యనారాయణ, బాలం శ్రీనివాస్, నాగభూషణం, కాచర్ల నాగరాజు, బంధనాథం వెంకటరమణ పాల్గొన్నారు.

కదిరి అర్బన్: మండలంలోని మరువతండాలో గణేష్‌నాయక్ కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ మొత్తాన్ని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ చేతులమీదుగా అందించారు.

రామగిరి మాజీ జెడ్పీటీసీ సభ్యుడిపై కేసు

రామగిరి: మండలానికి చెందిన టీడీపీ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రామ్మూర్తినాయుడుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జనార్దన్‌నాయుడు మంగళవారం తెలిపారు. సోమవారం గంగంపల్లిలోని రహదారిలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కరపత్రాలలు వేసి రోడ్డుపై దహనం చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఈ ఘటనలో ఆయనతోపాటు గంగాధర్, మహేంద్ర, అశోక్, నాగరాజు, వన్నూరప్ప, చౌడప్ప, ముత్యాలప్పలపైనా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.